# February -2024

ఈనాడు
epaper.eenadu.net



రుణాలు పంపిణీ చేస్తున్న రాస్ అధికారులు

## రైతుల ఆర్థిక ప్రగతితోనే దేశాభివృద్ధి

ఏర్పేడు, న్యూస్‌టుడే: రైతులు ఆర్థిక ప్రగతిని సాధించినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని రాస్ కృషి విజ్ఞానకేంద్రం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు అన్నారు. మండలంలోని పాపానాయుడుపేట రాస్ కార్యాలయంలో గురువారం రైతు రుణమేళా కార్యక్రమం నిర్వహించారు. 123 మంది రైతులకు రూ.68 లక్షల రుణాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించుకొని రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గిస్తే నాణ్యమైన పంట దిగుబడి పొందవచ్చని తెలిపారు. తేనెటీగలు, పుట్టగొడుగుల పెంపకంపై అన్నదాతలకు శిక్షణ కల్పించేందుకు చర్యలు చేపట్టామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలాజిరెడ్డి, వెంకట్‌కుమార్, మునిపార్థసారథి, మునేంద్ర, తిరుపాల్ పాల్గొన్నారు.

Date : 09/02/2024 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo : 04

సూర్య
www.suryaa.com
20 Feb 2024 - Page 3

## పుట్టగొడుగుల పెంపకంతో అధిక దిగుబడులు సాధించవచ్చు



మాట్లాడుతున్న శ్రీనివాసులు

కార్వేటి నగరం, మేజర్‌న్యూస్: రైతులు పుట్టగొడుగులు పెంపకం అధిక దిగుబడులు సాధించవచ్చని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం సోమవారం అన్నూరు పంచాయతీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయంలో అనుబంధ రంగాలైన ఉద్యానవనం, సెరికల్చర్, పుట్టగొడుగుల పెంపకం, అజోల్ల పెంపకం, పూల పెంపకం కూడా పాటిస్తే అధిక రాబడులు పొందవచ్చు అని తెలిపారు. వరి వేరుశనగ, చెరకు, నువ్వుల పంట మేలైన శంకర జాతి రకాల వాడడం ద్వారా అధిక సాధించవచ్చు అని తెలిపారు. రాజ్ క్రిష్ విజ్ఞాన కేంద్రం ద్వారా వ్యవసాయ రంగంలో సాంకేతిక నూతన వరవడులు సాంకేతిక పద్ధతుల ద్వారా గ్రామ అభివృద్ధి కొరకు అన్నూరు గ్రామాన్ని దత్తకు తీసుకోవడం జరిగింది. మహిళా రైతులకు పుట్టగొడుగుల పెంపకం మరియు ఇతర వ్యవసాయ అనుబంధ పరిజ్ఞానం అందించడం ద్వారా స్వయం సమృద్ధి సాధించవచ్చు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాస్త్రవేత్త పద్మజ, ఉద్యానవన శాస్త్రవేత్త సుధాకర్, అగ్రోనమి శాస్త్రవేత్త దివ్య, విస్తరణ శాస్త్రవేత్త రామకుమార్, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి హేమలత, ఏ ఈ ఓ హేమాద్రి, యూఎస్‌పి మునికృష్ణ రైతు దామోదరం, దొరై తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

## ప్రశ్న జవాబు

రేణిగుంట, న్యూస్‌టుడే: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు సమాధానాలు చెప్పిన రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.శ్రీనివాసులు

**ప్రశ్న:** వేరుసెనగకు లద్దెపురుగు ఆశించింది. నివారణ చర్యలు తెలపండి?

- చంద్రశేఖర్, రైతు, పెనుమూరు

**జవాబు:** లద్దెపురుగు పిల్ల పురుగులు గుంపులుగా ఉండి ఆకులపై పత్ర హరితాన్ని గోకి తిని జల్లెడగా మారుస్తాయి. నివారణకు నొవాల్యురాన్-200 మి.లీ లేదా క్లోరో ఫినాపైర్ 400 మి.లీ. లేదా రైనాక్సిపైర్ 50 మి.లీ లేదా ఫ్లూబెండియమైడ్ 40 మి.లీ. మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- డాక్టర్ ఎస్.శ్రీనివాసులు

Date : 27/02/2024 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

## సస్యరక్షణతోనే నువ్వుల్లో ఆశించిన దిగుబడులు

పుత్తూరు, న్యూస్‌టుడే: నువ్వుల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా ఆశించిన దిగుబడులు సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాసులు పేర్కొన్నారు. పుత్తూరు మండలం పైడిపల్లిలో రాస్ కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పీఎం కిసాన్ 16వ విడత నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారం చేశారు. రైతులకు పురుగుల మందులు అందజేశారు. వ్యవసాయాధికారి కోదండయ్య, కేవీకే శాస్త్రవేత్తలు దివ్య, రాముకుమార్, రైతులు పాల్గొన్నారు.

Date : 29/02/2024 EditionName : ANDHRA PRADESH( CHITTOOR. ) PageNo : 03